నేటి దినపత్రిక
# సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
సోమవారం | 19 | ఫిబ్రవరి | 2024 | పేజీలు : 11




## అగ్రంపహాడు జాతర ఏర్పాట్లు పూర్తి

జాతరకు అంతా సిద్ధం... జాతర పాలకవర్గం ప్రమాణ స్వీకారం



5 లో



# మేడారం పిలుస్తోంది..

## పోదాం పద... సమ్మక్క జాతర

మేడారంలో మొదలైన వన దేవతల జన జాతర

ఈ నెల 21న మహా ఘట్టం

ఏ విగ్రహం లేని అమ్మల గద్దె....

అంతులేని విశ్వాసానికి వేదిక





ఏటికేడు పెరుగుతున్న భక్తులు

ఈ ఏడాది కోటిన్నర భక్తుల వస్తారని అంచనా

ఎనిమిది రాష్ట్రాల నుంచి

పోటెత్తనున్న భక్తజనం

ప్రతి రోజు దర్శన భాగ్యమే

మేడారం, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్: పోదాం పద.... సమ్మక్క జాతరకు అంటూ భక్తులు మేడారం బాట పట్టారు. దేశం నలుమూలల నుంచి మేడారం బాట పడుతున్నారు. వనదేవత జాతరకు అంతా సిద్ధమైంది. ఈనెల 21 న సారలమ్మ ఆగమనంతో ప్రారంభమయ్యే జాతర 24న అమ్మ వార్ల వన ప్రవేశంతో ముగుస్తుంది. గిరిజనుల ఆరాధ్య దేవతలు, కష్టాలు కడతేర్చే కలియుగ దైవాలుగా ఆపదలో ఉన్న వారిని ఆదుకునే ఆపద్భాందవులుగా కేవలం తెలంగాణలో గాక భారత దేశంలోనే వన దేవతలుగా పూజలందు కుంటున్నారు. సమ్మక్క సారలమ్మల జాతర ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో మిగతా 2లో..



## పగిడిద్దరాజు దేవాలయంలో సీతక్క ప్రత్యేక పూజలు

8 లో

## రైట్... రైట్

200 బస్సుల నుంచి మేడారంలో... మొదలైన ఆర్టీసి ప్రస్థానం

ఈసారి మేడారానికి 6వేల బస్సులు

మేడారం మహా జాతరలో ఆర్టీసి కీలక పాత్ర

2 లో





## పోలీస్ @ మేడారం

14వేల మందితో పోలీస్ బందోబస్తు

ప్రత్యేక రోప్ పార్టీలు

475సీసీ కెమెరాలతో నిఘా వ్యవస్థ

సాంకేతిక పరిజ్ఞానం, ప్రత్యేక బలగాలు

జాతరకు కట్టుదిట్టమైన బందోబస్తు

7 లో

# మేడారం పిలుస్తోంది



మొదటి పేజీ తరువాయి..

1996లో రాష్ట్ర పండుగగా అప్పటి ప్రభుత్వం గుర్తించింది. రెండేళ్లకోసారి జరిగే మేడారం జాతర వస్తుందంటే చాలు ఈ మేడారం కుగ్రామం జనారణ్యంగా మారిపోతుంది. దేశ విదేశాల్లో ఎక్కడ ఉన్నా జాతర సమయంలో ఇక్కడకు వచ్చి మొక్కలు చెల్లించుకుంటారు. ఎప్పటిలాగే ఈ సారి కూడా సమ్మక్క సారలమ్మ జాతర సందడి మొదలైంది. ఏ జాతర కూ లేని ప్రత్యేకతలు అన్ని జాతర్లలో కనిపించే విశిష్టతలు మేడారంలో చూడొచ్చు. గల గల పారే జంపన్న వాగులో భక్తుల పుణ్య స్నానాలు కుంభ మేళాను తలపిస్తాయి.

## కోటిన్నర భక్తుల రాక అంచనా....

మేడారం మహా జాతరకు కోటిన్నర మంది భక్తులు అమ్మ వార్లను దర్శించుకుంటారని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. మేడారం మహా జాతరకు తెలంగాణ రాష్ట్రంతో పాటు పొరుగురాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్ , మహారాష్ట్ర, జార్ఖండ్ ఒడిశా, అస్సాం, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలి వస్తున్నారు. దాదాపు ఎనిమిది రాష్ట్రాల భక్తులు పోటెత్తనున్నారు. రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ మహాజాతర కు ఏడాదికేడాది భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. సుమారు 900 సంవత్సరాల చరిత్ర కలిగిన జాతర 1940వ సంవత్సరం వరకు చిలుకల గుట్టపై గిరిజనులు మాత్రమే జరుపుకునేవారు. తరువాత తెలంగాణ ప్రజలంతా కలిసి జరుపుకుంటున్నారు. భక్తుల సంఖ్య లక్షలోకి చేరుకోవడంతో ప్రభుత్వం ఎండోమెంట్ శాఖ పరిధిలోకి తీసుక వచ్చి జాతరను కొండ కింద జరపడం ప్రారంభించారు.



## ప్రతి రోజు దర్శన భాగ్యమే.....

మేడారం ఇప్పుడు ఓ పుణ్య క్షేత్రంగా మారింది. గతంలో మహా జాతర , మినీ మేడారం జాతర సమయాల్లోనే వచ్చే భక్తులు ఇప్పుడు ప్రతి రోజు ఇక్కడికి రావడం పరిపాటిగా మారింది. మేడారంలో ఇప్పుడు ప్రతి రోజు వనదేవతల గద్దెల ను దర్శించుకునే భక్తుల సంఖ్య పెరిగిపోతోంది. నిత్యం భక్తులు గద్దెల దగ్గరకు వెళ్లి అమ్మ లను దర్శించుకునే వీలు కల్పించారు. దీంతో ముఖ్యంగా సెలవు రోజులు అది, బుధ, గురు, శుక్ర వారాల్లో 10 వేల నుంచి లక్ష మందికిపైగా భక్తులు మేడారం వచ్చి అమ్మ వారికి మొక్కులు చెల్లిస్తున్నారు. 1996లో మేడారం జాతరను రాష్ట్ర పండుగా గుర్తించిన తరువాత మేడారంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈవో కార్యాలయం ఏర్పాటు చేశారు భక్తుల సేవ కోసం పదుల సంఖ్యలో ఉద్యోగులను నియమించారు. మేడారంలోని అమ్మ వారి గద్దెల చుట్టూరా గిల్స్ ఏర్పాటు చేశారు. స్వాగత తోరణం, టెంపుల్ మాదిరిగా కనిపించే నిర్మాణాలు చేశారు. సమ్మక్క, సారక్క పేర్లతో భవనాలు నిర్మించారు. భక్తులు తలనీలాలు సమర్పించడానికి కళ్యాణ కట్టలు ఏర్పాటు చేశారు. ఇవే కాక హరిత కాకతీయ హోటల్, ప్రైవేట్ హోటల్స్ వెలిశాయి. మేడారం , ఊరట్టం , కొండాయి , నార్లాపూర్ , రెడ్డి గూడెం తదితర ప్రాంతాలలో కుటుంబంతో సహా భక్తులు విడిది చేయడానికి ప్రైవేట్ రూమ్స్ కూడా అందుబాటులోకి వచ్చాయి.









# రైట్... రైట్

మేడారం, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్: మేడారంకు ఆర్టిసి సర్వసన్నద్ధమైంది. మొదట 200 బస్సుల నుంచి మొదలైన ఆర్టీసీ ప్రస్తానం ఈ సారి 6 వేలకు చేరింది. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం, అదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలతో పాటు మహా రాష్ట్ర నుంచి బస్సులు నడిపేందుకు అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ సారి జాతరకు ఆర్టిసి బస్సుల ద్వారా సుమారు 50 లక్షల వరకు భక్తులను ప్రయాణం చేస్తారని అధికారులు అంచనా వేసి ప్రణాళికలు రూపొందించారు. ఆయా జిల్లాల నుండి మొత్తం 51 ప్రత్యేక పాయింట్ల ద్వారా 6వేల బస్సుల ద్వారా భక్తులను మేడారానికి చేరేవేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 31 ప్రత్యేక పాయింట్లు, ఇతర జిల్లాలో 20 ప్రత్యేక పాయింట్ల నుంచి భక్తులను చేరవేస్తారు.. ఆర్డిసి వరంగల్ రిజియన్ నుంచి 2500 బస్సులు, కరీంనగర్ రీజియన్ నుంచి 750, ఖమ్మం నుంచి 500 , అదిలాబాద్ నుంచి 400, హైదరాబాద్ , రంగారెడ్డి, మెదక్, మహారాష్ట్ర లోని సిరోంచ నుంచి మిగితా ప్రత్యేక బస్సులు మేడారానికి నడపనున్నారు.

## ఆర్టీసీ కీలక పాత్ర....

మేడారం జాతరలో ఆర్టీసీ కీలకం కావడంతో జాతరలో సుమారు 15వేల మంది సిబ్బంది పాల్గొంటున్నారు. ఇందులో 200 అదికారులు, 4వేల మంది కండక్టర్లు, 12 వేల మంది డ్రైవర్ల తో పాటు సూపర్వైజర్లు, టీటీఐలు, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్ స్ట్రక్టర్లు , ఎంఎఫ్లు , ఎంసీలు , సెక్యూరిటీ ఉద్యోగులు, మెకానిక్లు, ఎలక్ట్రిషీయన్స్ హెల్పర్స్, శ్రామిక్స్ , సెక్షన్ ఆఫీసర్స్ , సివిల్ ఏఈలు విధులు నిర్వహిస్తారు.



## 20 ఎకరాల్లో తాత్కాలిక బస్ స్టేషన్....,

మేడారంలో 55 ఎకరాల స్థలంలో ఆర్టిసి అన్ని ఏర్పాట్లు చేసింది. గతంలో 40 ఎకరాల స్థలంలో ఏర్పాట్లు చేయ గా ఈ సారి మరో 15 ఎకరాలు అదనంగా సేకరించారు. 35 ఎకరాల్లో బస్సుల పార్కింగ్, మరమ్మ తులకు షెడ్, కార్మికులకు వసతి, అధికారులకు వసతి, తాగు నీటి సౌక ర్యం , మరుగు దొడ్ల ఏర్పాట్లు చేశారు. 20 ఎకరాలలో తాత్కాలిక బస్ స్టేషన్ భక్తులు బస్సులోకి చేరేందుకు రేయిలింగ్ ఏర్పాటు చేశారు. అంతే కాకుండా ఆర్టిసి బస్సుల్లో ఇందనం నింపేందుకు మేడారం రూట్లో 10 ప్రైవేట్ పెట్రోల్, డిజిల్ బంకులను లీజ్కు తీసుకున్నారు. ఒగ్లాపూర్, మల్లం పల్లిలో 2, జంగాలపల్లి, చెల్పూరు, జవహర్నగర్, చిన్నబోయినపల్లి, గోవిందరావు పేట, ఇంచెర్లతో పాటు ఖమ్మం రూట్లో మరో ప్రైవేట్ పెట్రోల్ బంకులు లీజ్ కు తీసుకున్నారు. మేడారం దారిలో నాలుగు చోట్ల వాహన మరమ్మతు కేంద్రాలు ఏర్పాటు చేశారు. మేడారం , తాడ్వాయి , పస్రా, గట్టమ్మ వద్ద ఈ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడ ఆరుగురు మెకానిక్లు , ఇద్దరు ఎలక్ట్రిషియన్లు పని చేస్తారు. కేంద్రాలతో పాటు 12 మెబైల్ వ్యాన్లు, 6 మోటర్ సైకిల్ స్క్వాడ్స్, రెండు క్రేన్లు, ఒక ట్రాక్టర్ ను సమకూర్చుకున్నారు. ప్రతి 20 కిలో మీటర్లకు ఒక పెట్రోలింగ్ స్టాప్ ను ఏర్పాటు చేశారు.

## జాతరకు కొత్తగా 700 టీమ్లు .........

మేడారంలో ఆర్టీసీ బస్ స్టేషన్ ప్రాంతంలో సీసీ కెమెరాలు బిగించి ఆర్టిసి కమాండ్ కంట్రోల్ రూం తో పాటు పోలీసు కమాండ్ కంట్రోల్ రూమ్కు అనుసంధానించారు. తిరుగు ప్రయాణంలో భక్తులను నేరుగా బస్సు ఎక్కించి తాడ్వాయిలో టికెట్ లు ఇస్తారు. ఇక్కడ వేగంగా టికెట్లు జారీ చేసేందుకు 400 మంది కండక్టర్లు ఉంటారు. జాతరకు కొత్తగా 700 టిమ్లు అందుబాటులో ఉంచారు. తాడ్వాయి వద్ద స్టాటికల్ సిబ్బందిని ఉంచి ఎన్ని బస్సుల్లో ఎంత మంది భక్తులు వచ్చారో నివేదిక రూపొందిస్తున్నారు.

# జాతర కమిటీలో అనర్హుల పేర్లతో లెటర్ ప్యాడ్

## ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జాతర కమిటీ డైరెక్టర్లు

## అనర్హుల పేర్లను తొలగించాలంటూ పలువురి డిమాండ్

## రెండుగా చీలిన రెండు గ్రామాల డైరెక్టర్లు

## వేర్వేరుగా వనదేవతల జాతర నిర్వహణకు ఏర్పాట్లు




మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ : మొగుళ్లపల్లి-ముల్కలపల్లి గ్రామాల మధ్యన నిర్వహించే శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర కమిటీలో అనర్హుల పేర్లతో లెటర్ ఫ్యాడ్ ముద్రించడంతో జాతర కమిటీ డైరెక్టర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 1977 సంవత్సరంలో ముల్కలపల్లి గ్రామానికి చెందిన వారు కొంతమంది.. మొగుళ్లపల్లి గ్రామానికి చెందిన వారు కొంతమంది వనదేవతలైన శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహణ కోసం డైరెక్టర్లుగా మరియు సభ్యులుగా చేరి.. కొంత రుసుంతో సభ్యత్వం పొంది.. జాతర కమిటీని ఏర్పాటు చేసుకుని.. జాతర ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకునేందుకు తీర్మానం చేసుకున్నామని, అప్పటి నుండి ఒక మారు జాతర కమిటీ చైర్మన్ పదవిని ముల్కలపల్లి గ్రామానికి కేటాయిస్తే..మరోమారు మొగుళ్ళపల్లికి కేటాయించేలా ఒప్పందం చేసుకున్నామని, డైరెక్టర్లు ఎన్నుకున్న వారితో వనదేవతల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించుకునేవారమని డైరెక్టర్లు తెలిపారు. కానీ ఈనెల 21 నుండి ప్రారంభమయ్యే శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర కమిటీలో రాజకీయ నాయకులు జోక్యం చేసుకొని చిచ్చు రగల్చారు. అయిన మొగుళ్ళపల్లి -ముల్కలపల్లి గ్రామాల డైరెక్టర్లు జాతర కమిటీని ఏర్పాటు చేసుకున్నప్పటికీ, ఆ కమిటీని కాదని..అనర్హుల పేర్లతో, జాతర ఉత్సవాలకు సంబంధం లేని వారితో లెటర్ ప్యాడ్ ముద్రించడం ఏంటని డైరెక్టర్లు ప్రశ్నిస్తున్నారు. ఈ జాతర కమిటీలో రాజకీయ నాయకుల జోక్యం మరింత ఎక్కువవ్వడంతో జాతర ఉత్సవాలు సజావుగా జరిగేలా లేవని గ్రామాలలో చర్చించుకోవడం గమనార్హం. జాతర కమిటీలో అనరుల పేర్లను ఎలా చేర్చారని, లెటర్ ప్యాడ్ ఎవరు ముద్రించారని, దీనికి బాధ్యులు ఎవరని డైరెక్టర్లు ప్రశ్నిస్తున్నారు. కాగా రెండు గ్రామాల డైరెక్టర్లు ఎవరికి వారుగా చీలి వేర్వేరుగా వనదేవతల జాతర నిర్వహణ ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సమాచారం. రాజకీయ నాయకుల ప్రమేయం రెండు గ్రామాల మధ్య చిచ్చు పెట్టడం కొసమెరుపు. ఇప్పటికైనా రాజకీయం నాయకుల జోక్యం తగదని, రాజకీయ నాయకుల జోక్యంతో గిరిజన దేవతల జాతర సజావుగా జరగకుండా గొడవలు సృష్టించే విధంగా ఉన్నాయని మండల ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు .




## ఆశాలపల్లిలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం



సంగెం ఫిబ్రవరి18(మేజర్ న్యూస్ సూర్య):మండలంలోని ఆశాలపల్లి గ్రామంలో ఆదివారం మన అమెరికా తెలుగు సంఘౌ (మాటా) మరియు బన్ను ఆరోగ్య సేవ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలకి ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో మహిళలకి రొమ్ము క్యాన్సర్,సర్వీకల్ కాన్సర్,ఛాతి ఎక్స్ రే, జి ఆర్ బి మరియు హెచ్ బి పరీక్షలు మగవారికి నిర్వహించారు.ఈ శిబిరాన్ని ఉద్దేశించి గ్రామ నివాసి మన అమెరికా తెలుగు సంఘం సభ్యులు చిన్నాల రామ్ మోహన్ యాదవ్ మాట్లాడుతూ పుట్టిన ఊరికి సేవ చేయాలని చిన్న ఆశతో (మాటా)అమెరికా వారితో కలిసి ఈ శిబిరాన్ని గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాటా అధ్యక్షులు డాక్టర్ గనగోని శ్రీనివాస్,రామ్ మోహన్, శ్యామల ప్రదీప్,ఇండియా కోర్డినేటర్ డా.విజయ్ భాస్కర్, వినోద్ కుమార్ రిటైర్డ్ ఏసిపి, డా. పరంజ్యోతి,బన్ను సొసైటీ జనరల్ మేనేజర్ రాజేందర్, గ్రామ మాజీ సర్పంచ్ బొల్లెబోయిన కిషోర్ యాదవ్,ఎంపిటిసి చిదిరాల రజిత-రాజు, తోట ప్రభాకర్,సాయి, అశోక్, గ్రామ మహిళలు, పెద్దలు, గ్రామ పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్



మహబూబాబాద్,టౌన్ ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలోని వేణుగోపాల స్వామి దేవాలయంలో ఆదివారం డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ఈనెల 24,25 తేదీలలో బొడ్రాయి మొదటి వార్షికోత్సవ వేడుకలు నిర్వహించుటకు దైవజ్ఞులైన వారిచే నిర్ణయించిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బొడ్రాయి వార్షికోత్సవ వేడుకల్లో చేయవల్సిన ఏర్పాట్ల గురించి చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బొడ్రాయి వార్షికోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలని పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో రాంరెడ్డి,చుక్కల ఉదయ్ చందర,నీరటి లక్ష్మీనారాయణ,ఖలీల్,ఎడ్ల రమేష్,ఆకుల హరిప్రసాద్,చిట్యాల జనార్దన్,పిల్లి సుధాకర్, కర్నూరపు గోపి,పోతురాజు రాజు,కోడి శ్రీను మొగిలి ప్రసాద్,గిరిధర్ గుప్తా,పట్టణ ప్రముఖులు,నాయకులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన పర్వతగిరి టిఆర్ఎస్ నాయకులు



పర్వతగిరి( ఫిబ్రవరి 18 )సూర్య న్యూస్: పర్వతగిరి మండలానికి చెందిన నారాయణపురం మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ల కుమారున్ని హాజరై టిఆర్ఎస్ నాయకులు ఆశీర్వదించారు. గూడెప్పాడు క్రాస్ రోడ్ సమీపంలోని ఎన్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన నారాయణపురం మాజీ సర్పంచ్ మండల టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు కుమారుడు శ్రావణ్ కుమార్ వివాహ మహోత్సవంలో మాజీ జడ్పిటిసి మేడిశెట్టి రాములు ¿అఇఖి చైర్మన్ మనోజ్ గౌడ్ ఃఇఉ ళ్కి రాజేశ్వరరావు మార్కెట్ మాజీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం నాయకులు దీనికి కొమురయ్య రమేష్ మాజీ సర్పంచ్ లతో హాజరై వధు వరుల ఆశీర్వదించిన జడ్పీ కో ఆప్టేడ్ సభ్యులు మహమ్మద్ సర్వర్ పాల్గొన్నారు



## విద్యార్థులు విధేయతను

# అలవర్చుకోవాలి

పర్వతగిరి (ఫిబ్రవరి 18 )సూర్యా న్యూస్: విద్యార్థులు విద్యాబుద్ధులతో పాటు విధేయతను పెద్దల పట్ల గౌరవాన్ని అలవర్చుకోవాలని ప్రముఖ సంగీత విద్వాంసులు పాండు రంగ శర్మ తెలిపారు. పర్వతగిరి మండల కేంద్రంలో శ్రీ రామ కృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో గత మూడు ఆదివారాల నుండి నిర్వహిస్తున్న బాల సంస్కార్ ప్రోగ్రాంకు ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థులకు విద్యాబుద్ధులను. త్యాగశీలత ను భగవంతునిపై ప్రేమ తల్లిదండ్రులపై గౌరవాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. బాల సంస్కార్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ జంగప్రసాద్ మాట్లాడుతూ ఇంకా ఆరు వారాలపా టు పర్వతగిరి మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సేవా సమితి స్థల ప్రాంగణంలో బాల సంస్కార్ ప్రోగ్రామ్మునిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.యోగాసనాలు, ధ్యానము రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు చింతపట్ల సురేందర్రావు బోధించారు వ్యక్తిత్వ వికాసపు అంశాలు, శతక సాహిత్యం వడ్లకొండ దయాకర్,నీతి కథలు ను రమేష్ కందగట్ల వివరించారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన హైదరాబాద్ టాటా కన్సల్టెన్సీ సాఫ్ట్వేర్ఉద్యోగి పవన్ క్రమశిక్షణను అలవర్చుకుంటే ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చు అని సూచించారు. గుణాత్మకమైన ఆటలు అశ్విివేక్ రణధీర్ మరియు వాలంటీర్ల ఆడించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పర్వతగిరి అధ్యక్షులు చిదురాల వేణుగోపాల్ ఆధ్వర్యంలో అతిథులకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి వాలంటీర్లు చంద్రశేఖర్ కిషోర్. పలువురు పాల్గొన్నారు



## అంతిమయాత్రలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు



పర్వతగిరి ఫిబ్రవరి 18 సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలో అనారోగ్యంతో నిన్న సాయంత్రం మృతి చెందిన మహంకాళి ఎల్లమ్మ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్రలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతి చెందిన ఎల్లమ్మ కుమారుడు మహంకాళి రామస్వామి కోడలు మంజు భార్గవి మనవడు మహంకాళి సాధానందం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించి మీకు మీ అండగా ఉంటామని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి టౌన్ అధ్యక్షులు కు సం రామచందర్ మండల బీసీ సెల్ నాయకులు కంటెం సుధాకర్ మార్ కొండయ్య మండల ఎస్సి సెల్ నాయకులు బొట్ల వెంకటేశ్వర్లు ముదిరాజ్ సంఘం నాయకులు బూత్ కన్వీనర్ రావుల రాజు సోమవారం గ్రామపటి అధ్యక్షులు పంతులు నాయక్ ముదిరాజ్ సంఘం నాయకులు నీరటి వెంకన్న మాజీ వార్డ్ మెంబర్ కొండ వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతిమయాత్రలు పాల్గొన్నారు.

### మొగి పురుగు నుండి తాటి వనాల రక్షణకు

# బ్యారిక్స్ ట్రాప్ ఏర్పాటు

### మొగి పురుగులను పూర్తిస్థాయిలో నియంత్రిస్తున్న బ్యారిక్స్ ట్రాప్ పరుషురాంపల్లి గీత కార్మికుల వినూత్న ప్రయత్నం



గణపురం ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య:మొగి పురుగు నుండి తాటి వనాల రక్షణకు బ్యారిక్స్ ట్రాప్ ఏర్పాటుకు, బస్వరాజు పల్లి, పరశురాంపల్లి గీత కార్మికులు శ్రీకారం చుట్టారు. మొగి పురుగు వల్ల తాటి వనాలు పూర్తిగా మృత్యువాత పడుతుండడంతో గీత కార్మికులందరూ సొసైటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఒక్క ఎకరం విస్తీర్ణంలో ఒక ట్రాపు సరిపోతుందని గీత కార్మికులు తెలిపారు. గౌడ్ ల జీవనోపాధిని కాపాడుకునేందుకు ఈ ప్రక్రియ ఎంతో మేలు చేస్తుందని వారు తెలిపారు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గీత కార్మికులందరూ ఈ ట్రాప్ లను ఉపయోగించి మొగి పురుగులను నియంత్రించవచ్చన్నారు.

## కల్లుగీత కార్మిక సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



గణపురం ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య: కల్లుగీత కార్మిక సంఘం కేజీ కేఎస్ 2024 నూతన క్యాలెండర్ ను ఆదివారం గణపురం మండల కేంద్రంలో కేజీ కేఎస్ జిల్లా అధ్యక్షులు బత్తిని శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గణపురం గీత సొసైటీ అధ్యక్షులు మార్క కొమురయ్య గౌడ్, ల్యదల్ల సమ్మయ్య గౌడ్ కార్యదర్శి అరెల్లి శంకర్ గౌడ్ మాజీ అధ్యక్షులు రాజు గౌడ్ రాజగోపాల్ గౌడ్ మొగిలి గౌడ్ వెంకటేశ్వర్లు గౌడ్ గీత సంఘం నాయకులు అర్జున్ గౌడ్, స్వామి గౌడ్ చిన్న మొగిలి గౌడ్ రామ్మోహన్ గౌడ్ అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెసరు విజయ్ చందర్ రెడ్డి



సంగెం ఫిబ్రవరి 18(మేజర్ న్యూస్ సూర్య):మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన ఆర్ఎస్ఎస్ కార్యకర్త కాసాని నవీన్ – నందిని వివాహ మహోత్సవానికి ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి,నరేష్, గోనె ముకుందం,ఇర్శడ్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.



## ఎస్.జి.టి స్కూల్ అసిస్టెంట్‌లో మధ్య వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలి

### జిల్లా అధ్యక్షులు కొరివి.సుదాకరా చారి

తొర్రూర్ ఫిబ్రవరి. 18.మేజర్ న్యూస్ (సూర్య): ఎస్..జి..టి., స్కూల్ అసిస్టెంట్లు, మధ్య వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలని, ఎస్.టి.యు.మహబూబాద్ జిల్లా అధ్యక్షులు కొరివి..సుదాకరాచారి , ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం తొర్రూర్ పట్టణ కేంద్రం లో ఏర్పాటు చేసిన ఎస్.టి.యు జిల్లా కార్య వర్గ సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు.పెండింగ్ లొ వున్న డి.ఏ లు చెల్లించాలని కోరారు.సి.పి.ఎస్.ను రద్దు చేసి పాత పెన్షన్ పెన్షన్ విదానాన్ని పునరుద్ధరించాలని ఆయువు డిమాండ్ చేశారు. కర్మ కాండం చేసిన ఉద్యోగికి 15 రోజుల వేతనాలతో కూడిన సెలవులు ఇవ్వాలన్నారు. కేజీ ,ఏబీ, ఎస్.ఎస్ .ఏలో పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి కలిపి మినిమం, టైం, స్కేలు ,ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలలో వెంటనే స్కా వేంజర్లను నియమించాలని కోరారు.వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు ,చేపట్టాలని, ఆదాయపన్ను పరిమితి రూ.పది. లక్ష .లకు పెంచాలి అని అన్నారు.ఎఫ్.ఎల్.ఎన్ ఉన్నతి కార్యక్రమంల,ను రద్దు చేయాలని కోరారు. ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారం కోసం ,ఎస్.టి.యు అలుపెరగని పోరాటం చేస్తుందని అన్నారు.ఈ సమావేశంలో ఎస్.టి.యు. సంస్థ ప్రధాన కార్యదర్శి. జి.. యాకోబు రెడ్డి .ఉపాధ్యక్షుడు. చంద్ర ప్రకాష్ గుంటుక యాకయ్య ,శ్రీనివాస్ ,రమేష్, హరికృష్ణ చారి ముఖ్య సలదారుడు విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గోగులవీరమ్మ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మురళి నాయక్

### యూత్ అధ్యక్షునిమనో ధైర్యాన్ని నింపిన మురళి నాయక్



నెల్లికుదురు ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్(సూర్య) కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలాఅండగా నిలుస్తుందని ఎమ్మెల్యే మురళి నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన మండలకాంగ్రెస్ పార్టీయూత్ అధ్యక్షులు గోగుల అశోక్ మాతృమూర్తిగోగులవీరమ్మ ఇటీవలె అనారోగ్యంతో మృతి చెందినవిషయం తెలుసుకొని మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్యమురళి నాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.కాంగ్రెస్ పార్టీ వారికి ఎల్లవేళలా అండగా నిలుస్తుందని ధైర్యంచెప్పారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శికాసం లక్ష్మారెడ్డి,గ్రామ శాఖ నాయకులు నలమాసబిక్షపతి,ఉప్పలయ్య,తదితరులు ఉన్నారు.



# ఆర్.టి.ఐ, హెచ్ఆర్‌సీ కమిషనర్లను వెంటనే నియమించాలి

### రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా శాఖ



భూపాలపల్లి రూరల్ ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య:ఆర్.టి.ఐ, హెచ్ ఆర్ సీ కమిషనర్లను వెంటనే నియమించాలని రాష్ట్ర ఈసీ సభ్యులు తోట రాజయ్య, న్యాయవాది మంత్రి రాకేష్, జిల్లా అధ్యక్షులు దుంద్ర కుమార్ యాదవ్‌లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం వారు మాట్లాడుతూభారత రాజ్యాంగం కల్పించిన పేద ప్రజల బ్రహ్మాస్త్రమైన సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) రాష్ట్ర కమిషనర్ ను మానవ హక్కుల ఉల్లంఘన జరగకుండా చూడాల్సిన మానవ హక్కుల కమిషన్ హెచ్ ఆర్ సీ కమిషనర్లను₹ వెంటనే నియమించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అమృత అశోక్ కురుమ₹ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరి స్వామి యాదవ్ , జిల్లా అధికార ప్రతినిధి బైకని రమేష్, ఇప్పకాయల రాధాకృష్ణ, కోరేబోయిన మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ అంత్యక్రియలో పాల్గొన్న ఎస్ఐలు





వాజేడు ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలంలోని పెద్ద గొల్లగూడెం గ్రామంలో కానిస్టేబుల్ పొడెం కోటేశ్వరరావు ములుగులో బస్సు ఢీకొన్న ఘటనలో మరణించిన విషయం తెలుసుకున్న అధికారులు స్వగ్రామంలోని అంత్యక్రియలకు వెంకటాపురం ఎస్సు రేఖ అశోక్ మరియు వాజేడు ఎస్ఐ వెంకటేశ్వరరావు హాజరయ్యారు. మృతుడు కోటేశ్వరరావు కు ఇద్దరు చిన్నపిల్లలు కావడంతో వారిని చూసిన అధికారులు కన్నీరు మున్నీరు అయ్యారు. కోటేశ్వరరావు ఎంతో మృదు స్వభావ్యాన్ని వివాదరహితుడని ఆయనతో ఉన్న స్నేహాన్ని తలుచుకుంటూ విచార వ్యక్తం చేశారు .అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యంగా ఉండాలని అధికారులు. సూచించారు అంత్యక్రియలలో చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలు స్నేహితులు బంధువులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



మహాముత్తారం ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య: బంజారాల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ 285వ జయంతి వేడుకలను ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో లంబాడీ తండా వాసులు ఘనంగా జరుపుకున్నారు. పురుషులు పొద్దున్నే స్నానాలు ఆచరించి కట్టెల పొయ్యిలను తయారు చేసి పలు రకాల వంటలు (నైవేద్యం) తయారు చేశారు. సేవాలాల్ మహారాజ్కు భోగ్భండార్ లో కడావో (బెల్లంతో చేసిన ప్రసాదం) మేరామా యాడికి మేకపోతు బలి ఇచ్చి (సోళాయి) వండి నైవేద్యం సమర్పించారు. తండా వాసులంతా ఇంటికో కొబ్బరికాయ తెచ్చి కొట్టారు. అనంతరం ప్రసాదం, సోళాయిని పంచి పెట్టి భక్తిశ్రద్ధలతో మొక్కులు సమర్పించారు. వేడుకల్లో భాగంగా మహిళలు, పురుషులు లంబాడా నృత్యాలు చేశారు. రోజంతా ఆటలు ఆడుతూ ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో తండా నాయకులు గుజురోత్ రాజు నాయక్, ఆలోత్ జగ్గు నాయక్, బానోత్ దస్రు నాయక్, పోరిక సమ్మయ్య నాయక్ తండా వాసులు పాల్గొన్నారు.

# అగ్రంపహాడు జాతర ఏర్పాట్లు పూర్తి



## జాతరకు అంతా సిద్ధం

## జాతర పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ఆత్మకూర్ ఫిబ్రవరి 18, (సూర్య న్యూస్):భక్తుల ఇలవేల్పు అగ్రంపహాడు సమ్మక్క సారలమ్మ జాతర ను అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. భక్తుల కొంగు బంగారం గా మినీ మేడారం వీరాజిల్లుతున్న సమ్మక్క సారలమ్మ జాతర లో భక్తులకు సకల సౌకర్యాలతో సిద్ధం చేశారు. తల్లుల మొక్కులు చెల్లించుకునేదుకు వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్మాణం గతం కంటే భిన్నంగా ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే స్నాన ఘట్టాలు, పార్కింగ్ స్థలాలఏర్పాటు, తో పాటుగా తలనీలాల కౌంటర్, క్యూ లైన్స్ ఏర్పాటు ప్రత్యేక దర్శనానికి ఏర్పాట్లు ను అధికారులు సిద్ధం చేశారుఅలాగే జాతరలో ఐమాస్ లైటింగ్ రంగురంగుల విద్యుత్ దీపాలు శాంతి భద్రతల పరిరక్షణలో 30 సీసీ కెమెరాలు ఏర్పాటు . చేయడం జరిగింది. ఇప్పటికే జాతరలో పిల్లలు ఆడుకునేందుకు రంగులరాట్నా లు, తినుబండాగారాల స్టాళ్లు ఆట వస్తువుల దుకాణాలు జాతరలో ఏర్పాట య్యాయి. భక్తులు ముందస్తుగా అమ్మ వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఎండోమెంట్ అధికారులు ముందస్తుగా హుండీలను ఏర్పాటు చేసి వన దేవతలు దర్శించుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

### జాతర పాలకవర్గ ప్రమాణ స్వీకారం

అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ జాతర జాతర కమిటీ ఆదివారం జాతర



ప్రాంగణంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం గావించారు. జాతర చైర్మన్ గా శీలం రమేష్, డైరెక్టర్లుగా ఆరుగురు సమన్వయ కమిటీ సభ్యులుగా ఆరుగురు జాతరలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జాతర చైర్మన్ శీలం రమేష్ మాట్లాడుతూ జాతర అభివృద్ధికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఎంతగానో కృషి చేశారని ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు. విజయవంతానికి అధికారుల స్థానిక ప్రజాప్రతి నిధులు సహకారంతో కృషి చేస్తానన్నారు. జాతరలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అడవి ముత్తారం ఎస్ఐగా మహేందర్ యాదవ్



మహాముత్తరం, ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య: త్వరలో జరుగనున్న లోకస భ ఎన్నికల్లో భాగంగా భూ పాలపల్లి జిల్లాలో ఎస్ఐ లు బదిలీలు చేపట్టారు. ఈ క్రమంలో అడవి ముత్తరాం నూతన ఎస్ఐగా మహేం దర్ యాదవ్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్క డ విధులు నిర్వహిస్తున్న దాసరి సుధాకర్ బదిలీపై వెళ్లగా భూపాలపల్లి జిల్లా ఎస్పీ ఆఫీస్ లో విధులు నిర్వహిస్తున్న మహేందర్ యాదవ్ బదిలీపై అడవి ముత్తరాం ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు.

## ముల్కనూర్ అంబేద్కర్ సంఘం కమిటీ ఎన్నిక



భీమదేవరపల్లి ఫిబ్రవరి 18 ( సూర్య మేజర్ న్యూస్ ): మండలం లోని అంబేద్కర్ సంఘాల పునర్విభజనలో భాగంగా అంబేద్కర్ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎ న్నుకున్నారు అధ్యక్షులు మాడుగుల భరత్ కుమార్ ను ఎన్నుకున్నట్లు నిర్వాహకులు అధ్యక్షులతోపాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నట్లు వారిలో ఉపాధ్యక్షులు మాడు గుల అజిత్ కుమార్, మాడుగుల అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి మాడుగుల నరేందర్,కోశాధికారి మాడుగుల వేణు, కార్యవర్గ సభ్యులు మాడుగుల రమేష్, మాడుగుల దిలీప్ ,మాడు గుల బాబు తదితరులను ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఎన్నికల్లో పాల్గొన్నవారు మాజీ సర్పంచ్ కొమరయ్య, సీనియర్ అంబేద్కర్ సంఘం నాయకులు మాడుగుల అశోక్ ,ఈశ్వరయ్య ,స్వామి, నవీను, ఎల్తూరి ప్రేమ్ రాజ్ ,బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# లక్నవరం సందర్శన నిలిపివేత

## రోడ్డుకు అడ్డంగా బారికేడ్ల ఏర్పాటు

## 19 నుండి 26 వరకు రాకపోకలు బంద్

గోవిందరావుపేట, ఫిబ్రవరి 18 (మేజర్ న్యూస్ సూర్య) : ప్రముఖ పర్యాటక కేంద్రమైన లక్నవరం సరస్సు సందర్శనను ఆదివారం నుండి పోలీసులు పూర్తిగా నిలిపివేశారు. బుస్సాపూర్ క్రాస్ వద్ద భారీగేట్లను అడ్డంగాపెట్టి పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. మేడారం జాతర దృశ్య పెద్ద సంఖ్య భక్తులు మేడారం సమ్మక్క



సారలమ్మ తల్లుల దర్శనానికి వెళ్లి లక్నవరం సందర్శనం చేస్తారు. ఈ క్రమంలో భక్తుల రద్దీ దృష్ట్యా పోలీసులు రవాణాపై ఆంక్షలు విధిస్తూ భారీకేట్లను ఏర్పాటు చేయడంతో భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాగా వాహనాల రద్దీ వల్ల ఎక్కువగా ప్రమాద జరిగే అవకాశం ఉన్నాయని అందుకోసమే రాకపోకలను నిలిపివేసినట్టు పసర ఎస్సు షేక్ మస్తాన్ తెలిపారు.





అంతేకాకుండా జాతర దృష్ట్యా రోడ్డు మార్గంలో పశువులను వదిలివేయడం చేయవద్దని భక్తుల వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలిగించకుండా పశువుల యజమానులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు

## సమ్మక్క సారక్క జాతరకు రావాలని మంత్రినీ ఆహ్వానించిన కమిటీ



భీమదేవరపల్లి ఫిబ్రవరి 18 ( సూర్య మేజర్ న్యూస్): ఈ నెల 21 నుంచి 24 వరకు ముల్కనూర్, కొత్తకొండ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా కార్యనిర్వాహణాధికారి పి కిషన్ రావు, జాతర ఉత్సవ కమిటీ అధ్యక్షులు వీరస్వామి , అశోక్ ముఖర్జీ, ఆదరి రవీందర్ , కొలుగూరి రాజులు మంత్రి పొన్నం ప్రభాకర్ ను జాతరకు రావాలని ఆహ్వానించారు. మినీ మేడారంగా పేరుగాంచిన, ముల్కనూర్ జాతరకు 45 ఏండ్ల చరిత్ర ఉంది. సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న తరుణంలో తల్లుల గద్దెల వద్ద జాతర పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ మాడుగుల వీరస్వామి తెలిపారు. మంత్రిని ఆహ్వానించిన పాలకవర్గంతో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిట్టల సారయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

మహాదేవపూర్. ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని మెట్ పల్లి గ్రామానికి చెందిన పిట్టల సారయ్య ఇటీవల భూపాలపల్లి పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తో ఆదివారం అఖిలభారత మహాసభ గ్రామ శాఖ యాదవ సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అతని కుటుంబ సభ్యులకు 1500 రూపాయలు బియ్యం బస్తా నిత్యవసర సరుకులు అందజేసి మృతునికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు, ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ మృతుని కుటుంబానికి యాదవ సంఘం అండగా ఉంతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సీనియర్ నాయకులు కాట్రేవుల లచ్చయ్య యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు మొగిలి మధుకర్ యాదవ్, ఉపాధ్యక్షుడు ముల్కల మండల నాయకులు కోటపాక మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



మహాదేవపూర్. ఫిబ్రవరి 18. మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని రాపల్లి కోట గ్రామానికి చెందిన బొచ్చు రాజు శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బొచ్చు రాజు కుటుంబానికి అఖిలభారత మహాసభ రాపల్లి కోట గ్రామ శాఖ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మృతుని ఇంటికి వెళ్లి ఆయన చిత్ర పటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ మృతుని కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సీనియర్ నాయకులు కాట్రేవుల లచ్చయ్య యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షుడు పంచిక మల్లేష్ కాటవీన రాజయ్య గడ్డం కొమరయ్య కాట్రేవుల నవీన్ పంచిక వెంకటస్వామి బత్తిని మల్లేష్ శ్రీనివాస్ కిష్ట స్వామి బట్టి శ్రీనివాస్ లింగయ్య బక్కసట్ల కొమురయ్య పాల్గొన్నారు.

# అసమానతల నిర్మూలన కోసం అవిశ్రాంత కృషి చేసిన వ్యక్తి జయగోపాల్

### సంస్మరణ సభలో ప్రజా సంఘాల నాయకులు

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ : తరతరాలుగా భారతదేశంలో సృష్టించి కొనసాగిస్తున్న వర్ణ వ్యవస్థ వల్ల ఏర్పడిన సకల అసమానతలను రూపుమాపడం కోసం భారత నాస్తిక సమాజం వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ జయగోపాల్ నిర్విరామ కృషి చేశాడని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం హన్మకొండ భీమారం పెరియార్ భవన్ లో భారత నాస్తిక సమాజం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ జయగోపాల్ సంస్మరణ సభలో విముక్త చిరుతల కక్షి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలకర శ్రీనివాస్, ఆల్ ఇండియా ఒబిసి చైర్మన్ సాయిని నరేందర్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి హరికృష్ణ, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ సమన్వయకర్త చార్వాక, హేతువాద సంఘం నాయకులు రమాదేవి, వేదాంత, భారత నాస్తిక సమాజం రాష్ట్ర కన్వీనర్ ఉప్పులేటి నరేష్, మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం అధ్యక్షుడు బైరి నరేష్ లు పాల్గొని ప్రసంగిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయగోపాల్ సమాజహితం కోసం చేసిన త్యాగపూరిత పోరాటాన్ని కొనసాగించినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని అన్నారు. రాబెర్ట్ గ్రీన్ ఇంగిర్ సాల్, చార్లెస్ బార్లే లాంటి అంతర్జాతీయ మానవ హక్కుల నేతలతో పాటు భారతదేశంలోని డాక్టర్ బి ఆర్. అంబేద్కర్, పెరియార్ లాంటి మహనీ యులను అధ్యయనం చేసి వారి భావజాలాన్ని ఆయుధంగా చేసుకొని పోరాటం చేయడమే కాకుండా ఇంగ్లీష్, తెలుగులో ఎన్నో రచనలు చేసి ఎన్నో సమావేశాల్లో ప్రసంగాలు చేసి ప్రజలను చైతన్యం చేయడంలో జయగోపాల్ కృషి చాలా గొప్పదని వారు అన్నారు. కుల వివక్ష, వర్ణ వివక్ష, లింగ వివక్షతతో పాటు మూఢనమ్మకాల నిర్మూలన, మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేసిన జయగోపాల్ భారతదేశంలో మూఢనమ్మకాల నిర్మూలన చట్టం తీసుకురావాలని ఎంతో పోరాటం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారత నాస్తిక సమాజం జాతీయ నాయకులు శ్యామల, రశీదు, జ్యోతికుమార్, రాష్ట్ర నాయకులు గుమ్మడిరాజుల సాంబయ్య, గుత్తికొండ చక్రాధర్, పెండ్యాల సుమన్, జాబాలి, యాదగిరి, వివిధ సంఘాల నాయకులు ఐతమ్ నగేష్, చాపర్తి కుమార్ గాడ్గే, పటేల్ వనజక్క, వెలుగు వనుతక్క, అరుణక్క, రమాదేవి, అమ్మవాడి శ్రీనివాస్, సింగారపు అరుణ, స్వప్న, సంతోష్, అనిల్, రాసమల్ల లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.




## చిట్యాల నుంచి మేడారంకు 40 ఆర్టీసీ బస్సులు ఏర్పాటు

చిట్యాల, ఫిబ్రవరి 18 ,మేజర్ న్యూస్: మండల కేంద్రం నుంచి మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తుల సౌకర్యార్థం కోసం 40 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచందర్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 20 నుంచి 24 వరకు చిట్యాల మండల కేంద్రం లో చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల మండ లాల ప్రజల సౌకర్యాం కోసం ప్రత్యేక బస్సు పాయింట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు. పెద్దలకు రూ.250, పిల్లలకు రూ.140 రూపాయలు చొప్పున టికెట్ చార్జీలు ఉంటాయని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలందరికీ బస్సు లలో ఉచిత ప్రయాణం కొనసాగుతుందని మహిళలం దరూ తప్పని సరిగా వారి వెంట ఒరిజినల్ ఆధార్ కార్డు తీసుకురావాలని వాటిని కండక్టర్లకు చూపించాలని కోరారు. ఈ అవకాశాన్ని మూడు మం డలాల ప్రజలు వినియోగించి ఆర్టీసీ కి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది సాద నంద కుమార్, ఓదెల నరసింహ రాములు, రవీందర్, క్యాతం రాజేందర్, నారాయణ, సతీష్ పాల్గొన్నారు.



## కిరాణ దుకాణంలోకి అంగన్ వాడి గుడ్లు

చిట్యాల, ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్: గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు అందించే పౌష్టికాహారం, కోడి గుడ్లు కిరాణా దుకాణంలో దర్శనమిస్తున్నాయని ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు వేల్పుల రాజకుమార్ ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో అంగన్ వాడీ కేంద్రాలల్లోని సరుకులు పిల్లలకు బాలింతలకు పంచవలసిన గుడ్లు, ఇతర సరుకులు మండల కేంద్రం లో కిరాణాలలో ప్రత్యక్షం అవుతున్నాయని చెప్పారు. జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధింత శాఖ పై పర్యవేక్షణ చేయని, అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులకు సంబందించిన ఆధారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాకేష్, సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరు నాగారంలో సత్తుపల్లి డిపో క్యాంపు ప్రారంభించిన ఎస్ఐ కృష్ణ ప్రసాద్



ఏటూరునాగారం ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య: సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా ఖమ్మం జిల్లా సత్తుపల్లి డిపో నుండి వచ్చిన సిబ్బంది ఏటూరు నాగారం నుండి మేడారంకు ఆదివారం నుండి శనివారం వరకు నడిపే బస్సుల క్యాంపును స్థానిక ఎస్సై కృష్ణ ప్రసాద్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి ఇక్కడకు వచ్చి ఇక్కడి నుండి మేడారంకు వారం రోజులపాటు బస్సులు నడుపుతూ ఈ ప్రాంత ప్రయాణికుల కు అమ్మవారిని దర్శించుకునే భాగ్యాన్ని కల్పిస్తున్న సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి ని ప్రత్యేకంగా అభినందించారు. ఏటూరు నాగారం నుండి మేడారంకు పెద్దలకు టికెట్ 80 రూపాయలు గాను పిల్లలకు టికెట్ 50 రూపాయలుగా నిర్ణయించినట్లు వారు తెలిపారు. ఏటూరునాగారం నుండి వారం రోజులపాటు మేడారంకు ప్రత్యేక బస్సులు నడపడం ఉన్నట్లు ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ,,టీ ఐ టూ వీ దామోదర్ రెడ్డి, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, ఎన్ రామకృష్ణ, వెంకటయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సమగ్ర అభివృద్ధికి సమన్వయంతో పని చేయాలి

### ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్: నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యలనుపరిష్కరించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు..ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా సాధారణ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా హాజరయ్యారు..ఈ సమావేశంలో జిల్లాలోని పలు అంశాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడి ఉన్నప్పటికీ ఎన్నికల హామీలలో భాగమైన 6 గ్యారంటీలలో ఇప్పటికే రెండు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని వాటికి తోడుగా మరో రెండు గ్యారంటీలను త్వరలోనే అమలు చేయబోతున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు అధికారుల పాత్ర ఎంతో కీలకమైందని జిల్లా స్థాయి అధికారులు మండల సర్వసభ్య సమావేశాల్లో హాజరవడం వల్ల ప్రజా సమస్యలు స్వల్ప వ్యవధిలో పరిష్కారం దొరుకుతుందని ప్రజలలో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని, జిల్లా అధికారులు తప్పకుండా మండల సర్వసభ్య సమావేశాలకు హాజరుకావాలని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకమైన కృషి చేస్తామని అన్నారు.మన జిల్లాలోని సిడిఎఫ్, డిఎం ఎఫ్టి లాంటి నిధులను మన జిల్లా ప్రయోజనాలకు ఖర్చయ్యే విధంగా అధికారులు ప్రణాళికలు రూపొందించి భూపాలపల్లి జిల్లాను రాష్ట్రంలో ముందు వరుసలో నిలపాలని తెలిపారు. రానున్న వేసవికాలం దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా స్థానిక ప్రజా ప్రతినిధులను సమన్వయం పరుచుకొని ఆర్డబ్ల్యూఎస్ ,మిషన్ భగీరథ ద్వారా నీటిని అందిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. మండలాల వారీగా రిపేర్లున్న బోర్లను,హ్యాండ్ పంపుల మరమ్మత్తులకు, నూతన పైపు లైన్ ల నిర్మాణం, పైపు లైన్ ల రిపేర్ కు అంచనాలను తయారుచేసి, మండలాల వారీగా హ్యాండ్ పంపు రిపేర్ మెకానిక్ లను నియమించాలని కావలసిన స్పేర్ పార్ట్స్ ను కొనుగోలు చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. గత సంవత్సరం వర్షాల కారణంగా వరదలు సంభవించి భూపాలపల్లి నియోజకవర్గంలో పెద్ద మొత్తంలో చెరువులు కుంటలు తెగిపోవడం తో రైతులు రెండు పంటలు నష్టపోయారని వానాకాలం పంటకు చెరువులను అందుబాటులోకి తేవాలని లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 78 చెరువుల మరమ్మతులకు నిధులు మంజూరు చేయించి మిగిలిన చెరువుల అంచనాలను తయారుచేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందించడం జరిగిందన్నారు. టెండర్లు పూర్తయిన చెరువుల మరమత్తు పనులను ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షించి వానాకాలం పంటకు రైతులకు అందుబాటులోకి తేవాలన్నారు వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు లభించే సబ్సిడీల వివరాలను రైతులకు తెలియపరుస్తూ ఎరువులను




అందుబాటులో ఉంచి వ్యవసాయ పరికరాలను పరికరాలు అందించాలని తెలిపారు.. భూపాలపల్లి పట్టణంలో ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకొని నేషనల్



హైవే వారితో సంప్రదించి భూపాలపల్లి పట్టణం చుట్టూ 7 కిలో మీటర్ల దూరం రింగ్ రోడ్డు ఏర్పాటు పై త్వరలో కేంద్రమంత్రి నితిన్ ఘడ్కరి కి కలిసి వివరిస్తామన్నారు.అసంపూర్తిగా ఉన్న మెడికల్ కాలేజీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళామని సింగరేణి నిధులతోఅభివృద్ధి చేస్తూసెకండ్ ఇయర్ క్లాసులు మొదలయ్యేటట్లు ఏర్పాటు చేస్తామన్నారుత్వరలో దానికి అనుమతులు సింగరేణి నుండి రానున్నాయన్నారు.

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ రానున్న వేసవిలో గ్రామాలలో నీటి ఎద్దులు లేకుండా అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు.జిల్లాలో ఇప్పటి వరకు 1000 మంది రైతులకు పట్టా దారు పాస్ పుస్తకాలు అందించామనిపెండింగ్ లో ఉన్నపట్టాదారు పాసుబుక్కులను త్వరలోనే పంపిణీ చేస్తామన్నారు. సర్వేయర్ల కొరత వల్ల ఆలస్యం జరుగుతున్నట్లు తెలిపారు.త్వరలోనే అన్ని మండలాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామపంచాయతీలో మిగిలి ఉన్న నిధుల వివరాలను ప్రకటిస్తామన్నారు గ్రామాలలో అవసరాల దృష్ట ఆ నిధులను ఖర్చు చేస్తామన్నారు. ఈ సమావేశం లో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

---

## పోలీస్ @ మేడారం



మేడారం, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్: మేడారం జాతరను దిగ్విజయం చేసేందుకు పోలీసు యంత్రాంగం సిద్ధమైంది. మేడారం మహా జాతరకు కోటిన్నర మంది భక్తజనం తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. శాంతి భద్రతల పరి రక్షణ, ట్రాఫిక్ , నేర నియంత్రణ, క్యూలైన్ లో తోపులాటలు అరి కట్టడం, వాహనాల పార్కింగ్ ఇలా అన్నింటి నిర్వహణలో పోలీస్ కీలకం. ప్రత్యేక బలగాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిం చుకుంటూ ప్రణాళికల అమలుకు కసరత్తు చేస్తున్నారు. జాతరను విజయవంతం చేయడంలో పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టింది. జాతర నిర్వహణ కు పోలీసులు సర్వం సిద్ధం చేశారు.

**14వేల మందితో బందోబస్తు....**

మహా జాతరలో 14వేల మంది పోలీస్ సిబ్బంది పాల్గొననున్నారు. జాతరలో డిజీ, ఇద్దరు డిఐజీలు, 20 ఎస్పీలు, 42 ఏఎస్పీలు, 150 డిఎస్పీలు, 400 మంది సీఐలు, వెయ్యి మంది ఎస్సైలతో పాటు సుమారు 14వేల మంది సిబ్బంది పాల్గొననున్నారు. జాతర నాలు గు రోజుల్లో షిఫ్టుల వారీగా భారీ బందోబస్తు చేపట్టేందుకు ఏర్పాట్లు చేశారు.

**475 సీసీ కెమెరాలు...**

475 పైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానంచేశారు. అంతేకాకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతర పరిసర ప్రాంతాల్లో 12 హెల్ప్ డెస్కును ఏర్పా టు చేస్తున్నారు. భక్తులు వారికి దగ్గరున్న పోలీసుల ద్వారా సేవలు పొందవచ్చు. ఏదైనా సమస్య తలెత్తితే ఫిర్యాదు చేస్తే అక్కడిక క్కడే పరిష్కరించేందుకు సిబ్బంది అప్రమత్తం చేస్తారు. ఐదు డ్రోన్ కెమెరాలు అందుబాటులో ఉంటాయి. తప్పిపోయిన వారిని గుర్తించేందుకు జాతర పరిసరాల్లో ఎల్ఈడి ఏర్పాటు చేయనున్నారు. రూట్ మ్యాప్ తెలిపే విధంగా ప్రత్యేక యాప్ను అందు బాటులోకి తేనున్నారు. ఇది భక్తులకు గైడ్ లా పని చేస్తుంది. ట్రాఫిక్ నియంత్రణ కు ప్రత్యేక చర్యలు చేపట్టారు. సమస్యలు తలెత్తకుండా భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. 27 చోట్ల హోల్డింగ్ పాయింట్లను సిద్ధం చేశారు. వాహనాలు చెడి పోయినా అడ్డంగా నిలిచినా వెంటనే తొలగించేందుకు 12 టోయింగ్ వాహనాలు, 112 జేసీబీలు, ట్రాక్టర్లను సిద్ధం చేశారు. ప్రతి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఇవి అందుబాటులో ఉం టాయి. 39 తనిఖీ కేంద్రాలు, 311 పోలీస్ ఔట్ పోస్టులు కూడా ఏర్పాటు చేస్తున్నారు. 34 ప్రాంతాలలో పార్కింగ్ స్థలాలను ఏర్పా టు చేశారు. అంతేకాకుండా అమ్మ వారు గద్దెలకు తీసుకు వచ్చే సమయంలోనూ రోప్ పార్టీలను ఏర్పాటు చేశారు. జాతర నిర్వహణకు పోలీసులు సర్వం సిద్ధం చేశారు.



## ఉమ్మడి వరంగల్ జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్: హనుమకొండ నగరంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఉమ్మడి వరంగల్ జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెస్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా చెస్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కన్నా మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రతినెల చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెస్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. దానిలో భాగంగానే ఆదివారం హనుమకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల విద్యార్థులకు చెస్ పోటీలు నిర్వహించామని పోటీలలో అండర్ 7, అండర్ 9, అండర్ 11, అండర్ 13, అండర్ 15 లలో కలిపి మొత్తం 80 మంది చిన్నారులు పాల్గొన్నారు అని ఆయన తెలిపారు. ఈ పోటీలలో ప్రతి కేటగిరిలో మొదటి, రెండవ, మూడవ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. చెస్ పోటీలలో పాల్గొనడం వల్ల చిన్నారుల మేధో శక్తి పెంపొంది చదువులో ప్రతిభ కనబరుస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. శ్రీనివాస్, డి. ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## 20న చలో సెక్రటేరియట్‌కు తరలిరావాలి

### సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణమాచార్యులు



ఇనుగుర్తి ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్( సూర్య): వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత కోసం రాష్ట్ర అర్చక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి తరలిరావాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు తిరునగరి కృష్ణమాచార్యులు అర్చకులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా చాలీచాలని గౌరవ వేతనంతో అర్చకులు నిత్య కైంకర్య సేవలతో పాటు,ఆలయాలలో ధూప దీప నైవేద్య కార్యక్రమాలు చేపడుతున్నారని, చాలీచాలని గౌరవ వేతనం తో కుటుంబాలను పోషించడం తీవ్ర ఇబ్బందికరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ డిమాండ్ల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లను కలిసి వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన తప్పేట రమేష్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముత్యాల శ్రీనివాస్ తమ్ముడు ముత్యాల శ్రీధర్-మనస్వి దంపతుల పెళ్లి వేడుకలో పాల్గొని నూతన దంపతులను మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, లింగాపురం గ్రామ మాజీ సర్పంచ్ తప్పెట రమేష్ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, భూషణబోయిన ఎల్లయ్య, సూర సుధాకర్, ముత్యాల సతీష్, అల్లెపు రాజు, అల్లెపు శ్రీనివాస్, అల్లెపు శివ, సుమన్, తప్పెట సునీల్, నరేష్, అఖిల్, అల్లెపు రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఆకాంక్ష మేరకే తెలంగాణలో పాలన

**ఎంతోమంది కుటుంబాలను వదిలి ఉద్యమంలో పాల్గొన్నారు**

**గత ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించలేదు**

**ఉద్యమకారులందరికీ న్యాయం చేస్తాం**

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**




హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల ఆకాంక్షల మేరకే పాలన సాగిస్తామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం హనుమకొండ లోని ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరై ఉద్యమకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అమరవీరుల స్మృతి వనంలో బార్ అండ్ రెస్టారెంట్ నిర్వహించడం అంటే అమరవీరులను అవమానించడమే అన్నారు. ఉద్యమకారులు జనం కోసం జీవితాన్ని త్యాగం చేసి పోరాడి రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించేందుకు కేసులు ప్రతిపాదికన తీసుకోవద్దు అని గాదె ఇన్నయ్య కోరగా తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేయడంలో ఉద్యమకారులు అనేక మార్గాలను అవలంబిస్తున్న తరుణంలో కొంతమంది పై కేసులు లేకుండా ఉండొచ్చు కేసుల ప్రతిపాదికన ఉద్యమకారులను గుర్తిస్తే వారికి అన్యాయం జరుగుతుంది అనే విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు ప్రవేశపెట్టిన అనేక డిమాండ్లను ముఖ్యమంత్రితో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారులను త్వరలోనే గుర్తించి న్యాయం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన సంస్కృతి కార్యక్రమాలు ఉద్యమకారులను ఆకట్టుకున్నాయి.



ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమకారుల ఐక్యవేదిక కన్వీనర్ రేపల్లె సర్వోత్తమ సూరి, చైర్మన్ గోధుమల కుమారస్వామి, గాద ఇన్నయ్య, పృథ్వీరాజ్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి రియాజ్, రవళి రెడ్డి, ప్రొఫెసర్ వెంకట్ నారాయణ, రమా దేవి, వివిధ ప్రజా సంఘాల నాయకులు,ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# పగిడిద్దరాజు దేవాలయంలో సీతక్క ప్రత్యేక పూజలు





ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 18 (మేజర్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా ములుగు నియోజక వర్గం లోని గంగారాం మండలం పునుగొండ్ల గ్రామములో పగిడిద్దరాజు దేవాలయం లో ఆదివారం పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతరకు పకడ్బందీగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పిఓ అంకిత్, మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అర్రెమ్ లచ్చుపటేల్, పూజారులుతో పాటు స్థానిక ఎంపీపీ, జెడ్పీటీసీలు, మండల అధ్యక్షులు, ఎంపీటీసీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తాడ్వాయి ఫిబ్రవరి 18 మెజర్ న్యూస్ సూర్య: మేడారంలో సోమవారం రెవెన్యూ ,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , దేవాదాయ ధర్మాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పర్యటించనున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ తో కలిసి అమ్మవార్ల గద్దేల ప్రంగణలను , హరిత హోటల్ , ఆర్టీసీ బస్టాండ్ , చిలకల గుట్ట పరిసర ప్రాంతాల్లో జరుగుతున్నా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారి రాజేందర్,ప్రోటోకాల్ అధికారి రాజ్ కుమార్,స్థానిక ఎమ్మార్వో రవీందర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఏటీఎంను లూటీ చేసిన దొంగలు

### 28 లక్షల అపహరణ

## దర్యాప్తుని వేగవంతం చేసిన పోలీస్ సిబ్బంది

బయ్యారం ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని ఎస్బిఐ,ఎటిఎం చోరీ గురైందన్న వార్త ఒక్క సారిగా మండల ప్రజలను ఉలిక్కిపాటు గురిచేసింది. వివరాల్లోకెళ్తే రామాలయం గుడి పక్కన ఉన్న ఎస్బిఐ,ఎటిఎం లో ఆదివారం రాత్రి సుమారు,రెండు గంటల సమయంలో గుర్తు తెలియని దుండగులు, నల్లటి వాహనంలో ఎస్బిఐ ఎటిఎం చుట్టూ పలుమార్లు రెక్కి నిర్వహించి పథకం ప్రకారం ఎస్బిఐ,ఎటిఎం ను గ్యాస్ వెల్డింగ్ పరికరాలతో షట్టర్ ను తొలగించి , లోపటికి చొరబడి ఏటీఎం మిషన్ను ధ్వంసం చేసి 28, లక్షల నగదు చోరీకి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న బయ్యారం పోలీస్ స్టేషన్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని దొంగతనం ఎలా జరిగిందని ఏటీఎంకు అమర్చిన సిసి పుటేజ్ ల ద్వారా దుండగులు ఎవరనే విషయంపై దర్యాప్తు చేపట్టారు. ఇదే సంఘటనపై బయ్యారం పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నత అధికారులకు






సమాచారం అందించగా,సమాచారం అందిన వెంటనే జిల్లా అడిషనల్ ఎస్పీ తిరుపతిరావు, సంఘటన స్థలాన్ని చేరుకొని దొంగతనం ఎలా జరిగింది అనే అంశంపై ఆరా తీసి పోలీస్ స్పెషల్ టీం తో దొంగతనానికి పాల్పడిన దుండగుల యొక్క ఫింగర్ ప్రింట్లు మరియు ఫుట్ ప్రింట్లు నమూనాలు తీసుకొని దర్యాప్తుకు ఆదేశించారు. అనంతరం వారు, మీడియాతో మాట్లాడుతూ, చోరీకి పాల్పడిన దుండగులు ఎవరైనా వారిని అతి త్వరలో పట్టుకొని, వారు చోరీ చేసిన నగదును వెలికి తీసి, వారిపై కఠినమైన చర్యలు చేపడుతామని వారు అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో వనదేవతలైన సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో దొంగలు ఇదే అణువుగా తాళం వేసిన ఇళ్లల్లో పలు బ్యాంకులలో వరుస చోరీలకు పాల్పడుతున్నారని వారన్నారు. కాబట్టి ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఇంటి నుండి వేరే ప్రదేశాలకు వెళ్లేటప్పుడు ఇంటికి తాళం తప్పనిసరిగా వేసుకోవాలని విలువైన వస్తువులు ఏవైనా ఉంటే అత్యంత భద్రత పరమైన స్థలాలలో ఉంచుకోవాలని, అలాగే మీ పరిసర ప్రాంతాల్లో గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా సంచరిస్తున్నట్లు మీకు అనుమానం కలిగితే స్థానికంగా ఉన్న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలియజేశారు.



## ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కలిసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు

కేసముద్రం,ఫిబ్రవరి 18, మేజర్ న్యూ (సూర్య): రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆదివారం హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వేం నరేందర్ రెడ్డి ని కలిసిన వారిలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి,టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రు నాయక్ ,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఎండి. అయూబ్ ఖాన్, మున్న భాయ్, కేసముద్రం యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రియాజ్ ఖాన్ తదితరులు ఉన్నారు.

## సీసీ రోడ్ల పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



కేసముద్రం, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలోని అమీనాపురం,కల్వల గ్రామాలలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడు తూ.. .గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సీసీ రోడ్లు మంజూరు చేసిందని తెలిపారు.పనులు సకాలంలో,నాణ్యతతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని,ఈ మేరకు నిధులు మంజూరు చేస్తూ రోడ్డు,డ్రైయినేజీల నిర్మాణం చేపడుతోందని ఎమ్మెల్యే మురళి నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,కల్వల గ్రామ మాజీ సర్పంచ్ గంట సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కదిరే రాధిక సురేందర్, ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, అమీనాపురం ఎంపీటీసీ అంబటి లక్ష్మి,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు రావుల మురళి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దామెరకొండ ప్రవీణ్ కుమార్, చిలువేరు సమ్మయ్య గౌడ్,గండి శ్రీనివాస్ తో పాటు పలువురు పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.





## తొర్రూర్‌లో మేడారం బస్‌లను ప్రారంభించిన డి.యస్.పి.వి.సురేశ్




తొర్రూర్ ఫిబ్రవరి .18 .మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ బస్టాండ్ లొ మేడారం వెళ్ళె భక్తులకు ప్రయాణ సౌకర్యం కొరకు తొర్రూర్ నుండి మేడారం వరకు డైరెక్ట్. బస్సులను , తొర్రూర్ డి.యస్.పి.గౌరవ. వి.సురేశ్ గారు తొర్రూర్ డిపో మేనేజర్ విశ్వనాథ్ గారితో కలిసి ప్రారంభించారు.డి.యస్.ఫి గారు మాట్లాడుతూ భక్తులు ఆర్.టి.సి లొ ప్రయాణించ గలరని అన్నారు..ఆర్.టి.సి.వారికి ప్రయాణికులు సహకరించా లన్నారు. డిపొ మేనేజర్ విశ్వనాథ్ గారు మాట్లాడుతూ ప్రయాణికుల కు సరిపడే బస్సు లను అందుబాటులో ఉంచు తామన్నారు. ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలని కోరినారు. మేడారం వెళ్లే మహిళా ప్రయాణికులు తెలంగాణ ప్రభుత్వం ,ప్రవేశపెట్టిన, ఫ్రీ .బస్, ఆధార్ కార్డుతో ఉచిత ప్రయాణం పొందవచ్చు అని డిపో మేనేజర్ తెలిపినారు.

## అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ నాయక్




ఇనుగుర్తి ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ ( సూర్య):అన్ని వర్గాల అభివృద్ధికి సంక్షేమానికి గ్రామాలఅభివృద్ధి కి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ అన్నారు. మండలం లోని కోమటిపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి కోసం ఇనుగుర్తి మండలానికి ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.1.50 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.అనంతరం గ్రామానికి చెందిన మేకల వెంకన్న ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. అధైర్య పడవద్దని అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు తెలిపారు.కార్యక్రమంలో ఎంపీటీసీ కదిరే జగన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్, జిల్లా నేత బైరు అశోక్ గౌడ్, శివాజీ, రావుల మల్లేశం,రాజు, మహేందర్,శ్రీను, బాలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు

### జిడబ్ల్యూఎంసీ ఇంచార్జి కమిషనర్ రాధిక గుప్తా

వరంగల్ టౌన్, 18 ఫిబ్రవరి, సూర్య న్యూస్; ఈ నెల 19 వ తేదీ సోమవారం జీ.డబ్ల్యూ.ఎం.సి ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు బల్దియా ఇంచార్జి కమిషనర్ రాధిక గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. మహా మేడారం జాతర, అమ్మవారిపేట జాతర విధుల్లో అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు, ఇట్టి విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు జీ.డబ్ల్యూ.ఎం.సి కార్యాలయానికి రాకూడదని కమిషనర్ కోరారు.



# ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్

## యువజన సంఘం మండల కన్వీనర్ ఎన్నిక

మలహర్ రావు 18, మేజర్ న్యూస్ సూర్య: ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘం మండల హడాక్ కమిటీ కన్వీనర్ గ మంథని సమ్మయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలపై జరుగుతున్న అసమానతలు దాడులు ఖండించాలని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రతి గ్రామ గ్రామ గ్రామాన తెలుపాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అజ్మీర్ సమ్మయ్య నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగుల రాజు పులిగంటి రాములు సీనియర్ నాయకులు ఇందారపు ప్రభాకర్, ముత్తయ్య, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ సభను విజయవంతం చేయండి



## జయశంకర్ భూపాలపల్లి ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి గాజుల బిక్షపతి

టేకుమట్ల ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఈనెల 21న నిర్వహించే ఎంఎస్పి,ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశా నికి ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరవుతు న్నారని ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ గాజుల బిక్షపతి అన్నారు.ఈ సందర్భంగా ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల ఇంచార్జి రేణుకుంట్ల సంపత్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలోని మాదిగ,ఉప కులాలు అధిక సంఖ్యలో హాజరై ఈ యొక్క సభను విజయవంతం చేయాలనీ అన్నారు.ఎస్సి వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నారని వర్గీకరణ అంశం చివరి ఘట్టంలో ఉందని,అన్నారు. మంద కృష్ణ మాదిగతోనే వర్గీకరణ సాధ్యం అవుతుందని,త్వరలో వర్గీకరణ జరిగిన తరువాత మాదిగ,ఉపకులాలు ఫలితాల్ని అనుభవించబోతున్నారని.ఈ చివరి ఘట్టంలోనే మాదిగల అందరూ తమ ఐక్యతను చాటుకోవాలని అందులో భాగంగానే వరంగల్ లో జరిగే సమావేశానికి ప్రతి మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ అంతడుపుల సురేష్ మాదిగ,జిల్లా సీనియర్ నాయకులు రాం రాంచందర్ మాదిగ,నాయకులు అకినపెల్లి మల్లయ్య మాదిగ,రాం కుమారస్వామి,మచ్చ రాజయ్య,ఎలుకటి కుమార్ తదతరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ వాసుల సమస్యాలను పరిష్కారం చేయాలి

## తుడుందెబ్బరాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి



కొత్తగూడ ఫిబ్రవరి 18 (మేజర్ న్యూస్ (సూర్య): అభివృద్ధి కి ఆమడ దూరం లో నెట్టివేయబడిన ఉమ్మడి కొత్తగూడ మండలం లోని ఆదివాసీ గిర్జన గూడేలు అనేక సమస్యల వలయం లో కొట్టుమిట్టాడుతూ వర్షాదారిత పంటల పై ఆధార పడి చాలి చాలని ఆర్థిక స్థోమతతో కాలం వెళ్ళదీస్తున్న ఆదివాసీ ఆదివాసీ, ఆదివాసేతర జనజీవనం అనేక పర్యాయాలు ములుగు ఎమ్మెల్యే గా కొనసాగిన సీతక్క మంత్రి హోదాలో కొత్తగూడ, గంగారం మండలాల పర్యటనకు వస్తున్న సందర్భంగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ, ప్రజా సమస్య ల పరిష్కారం చేయాలనీ ఈ రోజు కొత్తగూడ మండలా లోని వేలుబెల్లి గ్రామం లో తుడుందెబ్బ ముఖ్య కార్యకర్తల సమావేశా ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి మంకిడి సతీష్ అధ్యక్ష్యతన ఏర్పాటు చేయగా రాష్ట్ర సాంస్క ృతిక కార్యదర్శి ఆగబోయిన రవి. పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి కొత్తగూడ మండలం లో ప్రభుత్వ ప్రధాన కార్యాలయాలకు సొంతభవనాలు లేక ప్రజలకు అధికార యంత్రాంగం సరైన సమయంలో అందుబాటులో లేకపోవడం తో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, విద్యాలయాలు కూడ సరైన వసతులు లేక విద్యార్థిని విద్యార్థులు నాణ్యమైన విద్యను అందుకో లేక పోతున్నారని, పాఠశాల లను సుందరికరుణ చేసి మౌలిక వసతులు కల్పించాలని ఉమ్మడి మండలం లో పి హెచ్ సి లు హెల్త్ సెంటర్ లు ప్రజలకు వైద్య సదుపాయం అందించడం లో ప్రేక్షక పాత్ర వహిస్తున్నాయని వివిధ ప్రాంతాల్లో ఉండబడిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సరైన సిబ్బంది లేక ఉన్న సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కాకుండా ఉంటున్నారని ఎం సి హెచ్ సిబ్బంది నామ మాత్రపు విధులను నిర్వర్తిస్తూ చేతులు దులుపుకుంటున్నారని వీటి పైన ద్రుష్టి సారించి ఆసుపత్రుల ను ఆపగ్రేడ్ చేసి 100 పడకల ఆసుపత్రి లి గా చేసి వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యం గా మండల కేంద్రం లోని పశువుల వైద్యశాల భవనం ఎన్నో ఏళ్లుగా అభివృద్ధి కి నోచుకోకుండా సిద్ధిలావస్థలో ఉండబడి ఆ వైద్య శాలలో పని చేసే సిబ్బంది భయానక వాతావరణం లో పని చేయాల్సిన పరిస్థితి దాపురించిందని గ్రంధాలయం కు సైతం సరైన ప్రాంతం లో భవనం లేకపోవడం తో పాఠకులు, కాంపిటేటివ్ అభ్యర్థులు పఠనం చేసే పరిస్థితి లేదని ఇక ఇక్కడ గత ఐదు సంవత్సరాల క్రితమే మంజూరి అయినా మహాత్మా జ్యోతి రావు పూలే తెలంగాణ రెసిడెన్సియల్ బాలికల పాఠశాల ( ఎం జె బి ఆర్ ఎస్)(జి )ఇక్కడి నుండి తర్లించబడి ములుగు జిల్లాలోని ఆరెపల్లి లో కొనసాగుతుందని అట్టి పాఠశాలను వెంటనే కొత్తగూడ లో కొనసాగించాలని ఉమ్మడి కొత్తగూడ మండలం లో తాగు, సాగు నీరు లేక తీవ్ర ఇబ్బందులను ఎదురుకొంటున్న రైతులు, ప్రజల అవసరం మేరకు పుట్టల భూపతి గ్రామ పరిసర ప్రాంతం లోని ఉండ బడిన పంది పంపుల వాగు పై రిజర్వాయర్ నిర్మాణం చేసి రెండు మండలాల ప్రజల దాహర్తి ని తీర్చడం తో పాటు సుమారు మూడు వేయిల ఎకరాల వ్యవసాయ భూములకు నీరంద చేయాలని రోడ్ సదుపాయాలు లేని గ్రామాలు అనేకం ఉన్నాయాని వాటికి లింక్ రోడ్ల తో పాటు అంతర్గత రోడ్లను మంజూరి చేయించాలని గంగారం మండలం మడగూడ లో సహజ వనరైన సున్నం లభిస్తుందని ఈ గ్రామంలో సున్నం సేకర్ణ చేసే కుటుంబాలు అధికంగా ఉన్నాయని ఇక్కడ సున్నం ఉత్పత్తి కర్మాగారం ఏరపాటు చేస్తే సుమారు 2500కుటుంబాలకు ఉపాధి ఉంటుందని కర్మాగారా ఏర్పాటు కు చొర్వ చూపాలని వేదురు బొంగు సైతం గంగారం మండలం లో అధికంగా లభిస్తుందని ఇందుకోసం కూడ బొంగు సేకర్ణ ను చేపట్టాలని అదే విధంగా పారెస్ట్ అధికారులు గత ప్రభుత్వ హయాంలో ఆదివాసీ గిరిజనులు సాగు చేసుకుంటున్న భూమిని ఆక్రమణ చేసిన పూర్తిగా భూములు కోల్పోయిన రైతులకు తిరిగి ఇప్పించి వారికి రైతు భరోసా తో పాటు వ్యవసాయ బోర్లు మంజూరు చేయాలని కిష్టపురం లోని కుంటుబడిన మరమ్మగ్గాలా సెంటరును పునరుద్దరించి ఆయా గ్రామంలో ని ప్రజలకు జీవన భృతి కల్పించాలని ఉమ్మడి మండలం ను దత్తత తీసుకొని అన్ని రకాల మౌలిక సదుపాయలను కల్పించి అన్ని విధాలుగా అభవృద్ధి చేసే దిశగా మోడల్ గ్రామాలుగా తీర్చి దిద్దాలని ఈ సమస్యలు పరిష్కారం కోసం మంత్రి సీతక్క చొర్వ చూపి ఈ ఉమ్మడి మండల ప్రజలు రాజకీయంగా అందరించిన ఇక్కడి ప్రజల ఋణం తీర్చుకోవాలని జే, రామయ్య, దుగ్గరాపు నాగేశ్వర్ రావు. లు పాల్గొన్నారు



# మేడారం జాతరకు వెళ్లే భక్తులు సురక్షితంగా ఆర్టీసీలో ప్రయాణించి గమ్యస్థానాలు చేరుకోవాలి



## ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

మహబూబాబాద్,టౌన్ ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ ఆర్టీసీ డిపో నుంచి మేడారం జాతరకు వెళ్ళే భక్తుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆర్టీసి బస్సులను ఎమ్మెల్యే మురళి నాయక్ ఆదివారం జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం 150 ప్రత్యేక బస్సులను మహబూబాబాద్ నుండి మేడారం వరకు ఏర్పాటు చేసిందన్నారు మరియు





ఉచిత వైద్య శిబిరం,విశ్రాంతి స్థలము,నీటి సరఫరా,అలాగే ఎలాంటి తోపులాట జరగకుండా పోలీసు యంత్రంగాన్ని వారికి అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేసామని జాతరకు వెళ్లే భక్తులకు ప్రత్యేకమైన టికెట్ కౌంటర్స్ ను ప్రారంభించిందన్నారు. మహాలక్ష్మి పథకం క్రింద మహిళలు మేడారం జాతర వరకు ఉచిత బస్సు ప్రయాణం చేయవచ్చని మేడారం జాతరకు వెళ్లే భక్తులు సురక్షితంగా ఆర్టీసీలో ప్రయాణించి గమ్యస్థానాలు చేరుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్టిసి డిపో మేనేజర్,ఆర్టీసీ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## తొర్రూర్‌లో మేడారం బస్సులను ప్రారంభించిన డి..ఎస్.పి. వి .సురేష్



తొర్రూర్ .ఫిబ్రవరి. 18 .మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ బస్టాండ్ లో మేడారం వెళ్లే భక్తుల ప్రయాణ సౌకర్యం కోసం తొర్రూర్ నుండి మేడారం వరకు డైరెక్ట్ బస్సులను తొర్రూర్ డిఎస్పి వి సురేష్, డిపో మేనేజర్ విశ్వనాథ్ తో కలిసి ప్రారంభించారు డిఎస్పి మాట్లాడుతూ భక్తులు ఆర్టీసీలో ప్రయాణించగలరని అన్నారు ఆర్టీసీ వారికి ప్రయాణికులు సహకరించాలన్నారు .డిపో మేనేజర్ విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రయాణికులకు సరిపడే బస్సులను అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలని కోరినారు. మేడారం వెళ్లే మహిళా ప్రయాణికుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ బస్ ఆధార్ ,కార్డుతో ఉచిత, ప్రయాణం ,పొందవచ్చు ,అని డిపో మేనేజర్ తెలిపినారు.

## మేడారం భక్తులకు అందుబాటులో వైద్య సేవలు

### 20క్యాంపులుఏర్పాటు

### అకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ అప్పయ్య



తాడ్వాయి ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య: మేడారం వచ్చే భక్తులకు వైద్య శిబిరం ఆధ్వర్యంలో వైద్య సేవలు అదించడం జరుగుతుందని ములుగు డిఎంహెచ్వో అప్పయ్య అన్నారు. ఆదివారం ఆయన ఆకస్మి కంగా తనిఖీ చేశారు. జాతరకు రెండు రోజుల సమయం ఉండడంతో అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి సూచించారు. వైద్య శిబిరాల ద్వారా ఇప్పటివరకు దాదాపుగా 14000 పైచిలుకు ఓపి 650 ఇన్ పేషెంట్లను 67 పేషంట్లను ములుగు జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేశామ న్నారు. సిబ్బందికి అన్ని రకాల వసతులు ఏర్పాటు చేశామని 24 గంటల పాటు వైద్యం అందించడం జరుగుతుందని 20 కేంద్రాలలో కూడా టెంట్లువేసి వైద్యం అందించడానికి సిద్ధంగా ఉన్నారని అలాగే తాడ్వాయి వైద్యారోగ్య కేంద్రంలో తాత్కాలిక ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేశామని అన్ని రకాల వసతిసౌకర్యాలు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

### అధైర్యపడవద్దు అండగా ఉంటాం: రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆనంద్ కుమార్



ఆత్మకూరు:ఫిబ్రవరి 18 ,(సూర్య న్యూస్): కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు అధైర్య పడవద్దని ఆపదలో ఆదుకుంటామని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ ఆనంద్ కుమార్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కొత్తపల్లి శ్రీకాంత్,పానుగోటి రమణాచారి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆనంద్ కుమార్ మృతుల ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించి మనోధైర్యం చెప్పారు. రమణ చారి ఇద్దరు పిల్లలకు ఉచితంగా ఉన్నత విద్యను అందించడంతోపాటు కుటుంబానికి అండగా నిలుస్తానని భరోసానిచ్చారు.అలాగే గాయపడిన బండి సాంబయ్యను పరామర్శించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన అవసరమొచ్చిన నేను అండగా ఉండి అన్ని విధాల ఆదుకుంటానన్నారు. ఆయనతోపాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు పానుగోటి సత్యనారాయణ, నీరుకుల గ్రామ కమిటీ అధ్యక్షులు కిన్నెర చందర్, జిల్లా నాయకులు ఉడత మహేందర్, ఉడుత రాజేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం రాజు, ఉపాధ్యక్షులు దురిశెట్టి రాంబాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు డి శ్రవణ్, తదితరులు ఉన్నారు.

## గడ్డి మందు కొట్టిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సామల శాంత అనే మహిళకు చెందిన మొక్కజొన్న పంటపై అదే గ్రామానికి చెందిన చీమల కర్ణాకర్, సతీష్ అనే ఇద్దరు వ్యక్తులు గడ్డిమందు కొట్టడంతో బాధితురాలు ఫిర్యాదు మేరకు ఇద్దరి పై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ లక్ష్మణామూర్తి తెలిపారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

హనుమకొండ, ఫిబ్రవరి 18, సూర్య న్యూస్: ఈ నెల 19 వ తేదీ సోమవారం (నేడు) జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్య క్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా ప్రజలు ఫిర్యాదులు అందించడానికి కలెక్టరేట్ కార్యాలయానికి రాకూడదని అట్టి ప్రకటన లో వెల్లడించారు.